# Shakha Chinnadi

Singer: Vijaya Vipanchi

---

## TELUGU

శాఖ చిన్నది - హిందువుల కథ పెద్దది

వాళ్ళందరిని మేలుకొలిపి బలం పెంచుతున్నది !!

1.కోట్లమంది వున్నరు -సోయ లేకున్నరు

కేశవుడు పుట్టి,శాఖ పెట్టి,హిందువన్నడు !!

2.గల్లి గల్లి చూడర - జెండను నిలవెట్టిరి

ఆటపాటలాడి  దేశభక్తిని చూపెట్టిరి !!

3.దక్ష ఆరమన్నది - దండ తిప్పుతున్నది

దేశమాత సేవచేయ -దండు కదలుతున్నది !!

4.పాక్ చైన దుండగులు  - కయ్యానికి కాలుదువ్వె

సరిహద్దుల మన సేనకు పోరులో తోడుండెరా!!

5.గాలి తుఫానొచ్చినా -వరద ముంచుకొచ్చినా

కట్టుబట్ట లేనివాళ్ళ - కన్నీళ్ళు తుడిచెరా!!

6.ఒంటరితనమొద్దని - కుటుంబాలు ముద్దని

ఇల్లిల్లూ తిరిగి మనం అంతా ఒకటన్నది  !!

7.ఏ కులమైతేందిరా -భేదభావమేందిరా

యుగం మారుతోంది -జర బుద్ది మార్చుకొమ్మురా  !!

8.రామరాజ్య కాలం -భారత పురాణం

నేటికింక పల్లె జనం నోట్లొ నానుతున్నది !!

9.సింధుతీరమందునా - ఋగ్వేదం వెలిసెనా

వేల ఏళ్ళ జ్ఞానమింక విస్తరించు చుండెనా !!

10.ముక్కోటి దేవతలను మూలకుంచమన్నది

భారతాంబ కంటె మించి దైవం లేదన్నది !!

Generated by Vijayavipanchi